ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు : 10



ఆదిలాబాద్‌లో రాజీవ్ జ్యోతి సద్భావన యాత్రకు ఘనస్వా గతం - వీడ్కోలు

# ఊరూరా మురిసిన మువ్వన్నెల జెండా



## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా జెండా పండుగ

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు-విన్యా సాలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి)**

ఊరూరా మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. ఊరువాడ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా జ రుపుకున్నారు. చిన్నలు పెద్దలు తేడా లేకుండా ఆనం దోత్సాహాల మధ్య వైభ వంగా పంద్రాగస్టు వేడుకలను జరుపుకున్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహానేత లను స్మరిస్తూ ఊరురా పెద్ద ఎ త్తున నినాదాలు చేశారు. స్వాతంత్రం కోసం పోరాడి వారి ప్రాణాలు అర్పించి ఫలాలు అందించిన వారి ఆశయ సాధ న కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీ ల నాయకులు, సంఘాలు నా యకులు, అధికారులు, యువ తీ, యువకులు, ప్రభుత్వ ఉ ద్యోగులు, అధికారులు ఈ79 వి స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు అంగరంగ వైభవంగా జరు పుకున్నారు. శుక్రవారం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో అంత టా ఒక పండుగ వాతావరణం లా కనిపించింది. ప్రభుత్వ కా ర్యాల యాల వద్ద పాఠశాలల్లో గ్రామపంచాయతీ కార్యాలయా లలో పెద్ద ఎత్తున త్రివర్ణ ...మిగతా 2లో



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిండుకున్న ప్రాజెక్టులు

పేజీ 2లో

గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ రెండు గేట్లు ఎత్తివేతనీటిని విడుదల చేసిన ఎమ్మె ల్యే

# అంగరంగ వైభవంగాస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్ (ప్రజాజ్యోతి) ఆగస్టు15**



పోరాట యోధుడు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. స్వేచ్ఛ స్వాతంత్రాల వెనుక వేలాది మంది స్వాతంత్ర సమరయోధుల రక్తత్యాగం దాగి ఉంది, వారి త్యాగం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్,జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చారిత్రక గోల్కొండ కోట ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్‌కు ఆసిఫాబాద్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. చిత్తరంజన్ నేతృత్వం వహించారు.తెలంగాణ కేడర్‌కు చెందిన 2022 బ్యాచ్ అధికారి అయిన చిత్తర ంజన్, 2024 సెప్టెంబర్ 17న జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరేడ్‌కు కూడా కమాండర్‌గా వ్యవహరించి, తన నాయకత్వం, డ్రిల్ నైపుణ్యాలకు విశేష ప్రశంసలు అందుకున్నారు.ప్రస్తుతం అసిఫాబాద్ ఏఎస్పీగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. ప్రదర్శనలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చా యి. జిల్లా పోలీస్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పేజీ 8లో



# స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించింది

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సింగరేణి సీఎండి ఎన్. బలరామ్

# ఊరూరా మురిసిన మువ్వన్నెల జెండా

(మొదటి పేజీ తరువాయి)

పథాకాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహా యోధు ల నూ స్మరిస్తూ పెద్ద ఎత్తున ని నాదాలు చేశారు. కాంగ్రెస్, బిజె పి, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం తదితర పార్టీల నాయకులు సై తం వారి కార్యాలయాల వద్ద



ఎంతో సంబు రంగా త్రివర్ణ ప తాకాలని ఎగురవేశారు. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మ ల్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ జి ల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు వారి కార్యాల యాల వద్ద త్రివర్ణ పథాకాల ను ఎగురవేశారు. జిల్లా కేంద్రా లలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లలో పోలీసులు అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ, పథ కాలను అతిథులు ప్రజలకు వి వరించారు. ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ పథ కాలతో కూడిన ఏర్పాటు చేసి న స్టాళ్లను సైతం అతిథులు ప రిశీలించారు. తెలంగాణ రా ష్ట్రంలో ఉన్న సంస్కృతి సాంప్ర దాయాలను సైతం ప్రతిబం బించేలా ప్రదర్శనలు నిర్వహిం చారు. అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాలలో ఎమ్మెల్యే లు వారి క్యాంపు కార్యాలయాల వద్ద త్రి వర్ణ పథాకాలను ఎగరవేశారు.

## ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ రాజర్షి షా నేతృత్వంలో ఈ పంద్రాగస్టు వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ





హాజరయ్యారు పోలీస్ పర్య టనలో నిర్వహించిన స్వాతం త్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం వివిధ ప్రభుత్వ శాఖల లో తమ విశిష్ట సేవలను అంది స్తూ ప్రశంసలు అందుకున్న వా రికి అవార్డులు ప్రధానం చేశా రు. ఈ సందర్భంగా విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమా లు, విన్యాసాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రభుత్వం చే పడుతున్న అభివృద్ధి, సంక్షేమ



పథకాలకు సంబంధించిన, తె లంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు సంబంధించిన స్టాళ్ల ను ఏర్పాటు చేశారు. సమాచా ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ సైతం అతిథులు తిలకించారు.

**79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన షాల్స్ లో**





**బాగంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శన స్టాల్ ను తిలకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ, ఎంఎల్ఏ లు తదితరులు**



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిండుకున్న ప్రాజెక్టులు

దిగువ ప్రాంతానికి వదలెందు కు సిద్ధమవుతున్న అధికారు లు

గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ రెండు గే ట్లు ఎత్తివేత

నీటిని విడుదల చేసిన ఎమ్మె ల్యే

సాత్నాలా, మత్తడి వాగు, కడెం ప్రాజెక్టుల నీరు వదిలేందుకు సిద్ధమవుతున్న అధికారులు

దిగువ ప్రాంతాల గ్రామలకు హెచ్చరికలు జారి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి)

మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలోని ప్రాజెక్టులు నిం డుకుండల మారుతున్నాయి. ప్రాజెక్టులో ఉన్న నిలువ కంటే స్థాయిని మించి నీరు చేరుతుం ది. దీంతో అధికారులు అస్త్ర అప్ర మత్తమవుతున్నారు. ప్రా జెక్టుల దిగువన ఉన్న ప్రాంతా ల ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏ క్షణంలోనైనా నీటిని వదిలే అవకాశం ఉంద ని, ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సూచనలు జారీ చేస్తు న్నారు. ముధోల్ అసెంబ్లీ ని యోజక వర్గంలో ఉన్న గడ్డెన్న వాగు ప్రాజెక్టుపూర్తిస్థాయి లో నిండి పోయింది. దీంతో రెండు గేట్లను ఎత్తివేసి దిగువకు నీరు వదిలారు. శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్విచ్ నొక్కి గేట్లు ఎత్తి వేసి దిగువన ఉన్న సుద్ద వాగు లోకి నీటిని వదిలారు. ప్రాజె క్టు లోకి ఇన్ ఫ్లో 15 వేల క్యూసె క్కుల నీరురాగా, 5 వేల క్యూసె క్కుల నీటిని సుద్ద వాగులోకి వదిలారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పవార్ రామారావ్ పటే ల్ మాట్లాడుతూ వాగు పరి వా హక ప్రాంత ప్రజలు అప్రమ త్తంగా ఉండాల్సిందిగా సూచిం చారు. ప్రాజెక్టు నిండడం సంతో షకరమన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు పార్టీ నాయ కు లు, ప్రాజెక్టు అధికారులు పా ల్గొన్నారు.

మత్తడివాగు ప్రాజెక్ట్ ప్రకటన

మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మత్తడి ప్రాజెక్టు నీటిమట్టం పెరిగిపోయిందని ఏ క్షణాల్లోనైనా గేట్లు తెరిచే అవ కాశం ఉందని ఆ ప్రాజెక్టు అధి కారులు ప్రకటించారు. పోలీస్, రెవెన్యూ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మత్తడివాగు పరివాహక ప్రాంతంలో ( క్యా చ్మెంట్) వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున శుక్రవారం మత్తడి వాగు ప్రా జెక్టు వరద గేట్లు నుండి ఈ రాత్రి 10:30 గంటలకు నీరు ని వదిలే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతం లోకి (దిగువన) ఎవరు కూడా వెళ్ల కుండా ఉండాలని కోరారు.

సాత్నాలా ప్రాజెక్ట్ ప్రకటన



సత్నాల ప్రాజెక్టులకు రా ఎగువ ప్రాంతం నుంచి అధికంగా నీరు చేరుతుందని ఈ క్షణంలోనైనా ప్రాజెక్టు గేట్లు తెరిచే అవకాశం ఉందని పరివాహక ప్రాంత ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని ఆ ప్రాజెక్టు అధికారులు ప్రకటన జారీ చేశారు. పోలీస్,రెవెన్యూ అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు సాత్నలా పరివాహక ప్రాంతంలో( క్యాచ్మెంట్) వర్షా లు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున శుక్రవారంసాత్నాల ప్రాజెక్టు వరద గేట్లు నుండి ఈ రాత్రి 10:30 గంటలకు నీరు ని వదిలే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతం లోకి (దిగువన) ఎవరు కూడా వెళ్ల కుండా ఉండాలని కోరారు.



# 6వ వార్డ్ హ్యాండీ క్యాప్ కాలనీ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ టౌన్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**



అదిలాబాద్ పట్టణంలోని ని 6 వ వార్డు హ్యాండీక్యాప్ కాలనీ లో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీ వాసులు ఘనంగా జరుపుకున్నారు. రిటర్డు ఆర్మీ సుదర్శన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చులేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. కాలనీ వాసులు అందరు కలిసి ఐక్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాలనీవాసులు ఏఎస్ఐ రాఘవేంద్ర, సతీష్, రమేష్, రాకేష్, నరేష్ , ఆశన్న, సుధాకర్,చంటి,నాగన్న, సత్యన్న,రాజు, శివన్న,అంగన్వాడి టీచర్ సంగీత ,ఆయమ్మ లక్ష్మి,పిల్లలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఖానాపూర్ ఆధ్వర్యంలో వాసవి మాతకు చీర-సారె

**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )**




నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో శుక్రవారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవి క్లబ్ ఖానాపూర్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత దేవాలయంలో పవిత్ర శ్రావణమాసం సందర్భంగా వాసవి మాత అమ్మవారికి , చీర–సారె, బహూకరించారు ప్రత్యేకంగా పూజలు చేసి పూలు పండ్లు నైవేద్యంగా ఇచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు సుమారు 300 ల మంది ఆర్యవైశ్య సోదర సోదరీమణులతో ఊరేగింపుగా వెళ్లి చీర సారె సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్, వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేశి రవిందర్,ప్రదాన కార్యదర్శి చిటికేశి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, వనిత క్లబ్ కోశాధికారి శ్రీమతి మార రమ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**నార్నూర్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)**

. 79వ స్వాతంత్రదినోత్సవం సందర్బంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలోగ్రామ పంచాయతీ కార్యాలయం, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్ మరియు ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలో కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ,బిరుజులాల్, పుష్కర్ జ్ఞానోబా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవరావుబిజెపి మండల అధ్యక్షులు రాథోడ్ బిక్షపతి అధ్యక్షుడు జాదవ్ కైలాస్ కాంతారావు, సుల్తాన్ ఖాన్, ప్రణీత, దేవిక బాయి, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

## సేవా భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాక్సుల పంపిణీ

ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) ఖానాపూర్ మండలంలోని శ్రీరామ్ నగర్ లో గల సెకండ్ దరి పాఠశాల తో పాటు బాలికల ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా భారతి ఆధ్వర్యంలోఅట్లాస్, బాక్సులను పంపిణీ చేశారు పలువురు సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛందంగా విద్యార్థులకు వృద్ధ పేద లకు సహాయ సహకారాలు అందించాలన్నారు సేవా భారతి సభ్యులు జోగు రమేష్ షికారి లోకేష్ అల్లాడి ఉదయ్ జంగాల భీమరాజు ఆదాముల అక్షయ్ లో ఉన్నారు ఈ కార్యక్రమాల్లో సెకండరీ పాఠశాల హెచ్ఎం సుజాత బాలికల ఉన్న పాఠశాల మండల విద్యాధికారి ఈ సంధ్యారాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# సాత్నాల బిజెపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్ టౌన్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి )

అదిలాబాద్ జిల్లా కొత్తగా ఏర్పడిన సాత్నాల మండలం బిజెపి కార్యాలయంలో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు అస్తక్ సుభాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చులేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాత్నాల మండల




జెడ్పిటిసి ఇన్చార్జ్ పోతురాజు రమేష్, ఎంపీటీసీ ఇన్చార్జ సురేష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ దినేష్, స్వామి,తిరుపతి, ,పంద్ర రాము, బాలు,డోకే సంతోష్, శక్తి కమిటీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఝరి సొసైటి లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

ఆదిలాబాద్ టౌన్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఝరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ అధ్యక్షులు ఎల్మ శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చులేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. సొసైటీలో రైతులకు ఎరువులు సరసమైన ధరలలో లభిస్తాయన్నారు. సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. .ఈ కార్యక్రమంలో సీఈవో రాజు, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.



# కండేస్కర్ సొసైటీ కు అవార్డు



**ఆదిలాబాద్ టౌన్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ పట్టణంలో ఆదిత్య కంద్రెస్కర్ సొసైటీ ఎన్నో సామాజిక సేవలు అందిస్తూ, పేదవారికి అండగా నిలుస్తూ, ఉచిత అంబులెన్స్, వైకుంఠ రథము, యువకులకు క్రీడల్లో రాణించిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నారు. ఆదిత్య కండెస్కర్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదిత్య కండేస్కర్ మాట్లాడుతూ తను చేసిన సేవ పనులకు స్వతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ రాజార్శి షా, ఎస్పీ అఖిల్ మహజన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సం తో ష కరమన్నారు. ఇకముందు పేదలకు అండగా ఉంటానన్నారు.

# ప్రెస్ క్లబ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో ని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని, దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల రుణం మనం ఎప్పటికీ తీర్చులేమని, కానీ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సురకంటి ముత్యంరెడ్డి, పాత్రికేయులు గుడిసె రాజేందర్, జెడ్డి శ్రీనివాస్, మెట్టు ప్రసాద్, జెడ్డి మహేష్ , కే.వి.రాజు, రాజా గౌడ్, ఈశ్వర్, ముత్యం, శేఖర్, నరేష్, పోశెట్టి పాల్గొన్నారు.



# 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 15



బజార్హత్నూర్ మండల కేంద్రంలో పలు కార్యాలయాల్లో పలు పాఠశాలల్లో అలరించిన చిన్నారుల ర్యాలీ పాఠశాలల్లో సాంస్కృతి కార్యక్రమాలు 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక తహసిల్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్యాంసుందర్. మండల పరిషత్ లో ఎంపీడీవో శ్రీనివాస్. గ్రామ పంచాయితీలో కార్యదర్శి సునీల్ రెడ్డి. పోలీస్ స్టేషన్లో ఎస్సై సంజయ్ కుమార్. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ భీమ్రావు . తో పాటు వివిధ ప్రభుత్వ. పరిషత్ పాఠశాలలో. ప్రైవేటు శ్రీ సరస్వతి శిశు మందిర్. పాఠశాలలో. బిజెపి. టిఆర్ఎస్ యువజన సంఘాలు. నాయకులు. మాజీ. సర్పంచులు జడ్పిటిసిలు ఎంపిటిసిలు గ్రామ పెద్దలు ఆయా ముఖ్యలచే త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థుల ర్యాలీ వివిధ రకాలుగా స్వాతంత్ర్య అమరవీరులు గాంధీ సుభాష్ చంద్రబోస్ వివేకానంద తో పాటు భారతమాత వేషాధారణతో గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



సోన్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి)

సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు పాఠశాలలు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ, ప్రభుత్వ ఆసుపత్రి, స్థానిక పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో మల్లేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సోన్ తహసీల్దార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేయడం వల్లే స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఆ మహానుభావుల వల్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, నాయకులు, యువకులు, వీడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ పౌర సారపాల డీలర్ గా వెంకటేశ్వర్లు

### జిల్లా కలెక్టర్ చైర్మన్ లచే అవార్డు

ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) ప్రతి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా



ఇచ్చే పలు ఉద్యోగ ఉపాధ్యాయ స్వచ్ఛంద సంస్థల అవార్డులు నిర్మల్ జిల్లాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పంపిణీ చేశారు ఇందులో ఖానాపూర్ కు చెందిన ఉత్తమ పౌర సరాపాల డీలర్గా శ్రీరామ్ నగర్ కు చెందిన అల్లాడి వెంకటేశ్వర్ కు అవార్డు వరించింది రాష్ట్ర ఆర్థిక సంఘ ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవంని పురస్కరించుకొని

### నార్నూర్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య అతిథులగ పాల్గొన్న పెందోర్ దాదిరావు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు

నార్నూర్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)




విద్యార్థిని విద్యార్థులతో ప్రసంగిస్తూ 2025 సంవత్సరంలో భారత దేశం ప్రపంచం లోనే ఎంతో అభివృద్ధి సాధించి శాస్త్ర సంకేతిక రంగంలో అంతరిక్ష పరిశోధనలో క్రీడాలో వ్యవసాయరంగలో ఎంతో పురోగతి సాదిస్తోంది కానీ ఇంకా మన పేదరికం పర్యావరణ కాలుష్యం సామజిక అసమానత వంటి సమస్యలు విషయాలు మర్చిపోవద్దు స్వాతంత్ర స్ఫూర్తితో వాటికీ మనము అభివృద్ధికి కృషి చెయ్యాలి దేశ స్వాతంత్రం అమరులు అయినటువంటి మహనీయలకు స్మరించుకుంటూ వలకు ఘననివాళి అర్పిస్తూ వాలని ఆదర్శంగ తీసుకొని మనం క్రమశిక్షణతో మన లక్ష్యాన్ని సాధించి తల్లి దండ్రుల గురువులను గౌరవించే స్థాయికి ఎదగాలి ముఖ్యంగా విద్య లేని సమాజానికి పునాదులుగా నిలవాలి విద్యను ప్రేమించాలి అని నేటి 79వ స్వాతంత్ర దినోత్సవంలో ప్రతి సంవత్సరం 15 ఆగస్టున పండగ వాతావరణం గ నిర్వహించాలి అని అన్నారు ఈ కార్యక్రమం లోనార్నూర్ ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ వెంకట కేశవ్ కంబ్లె బాలాజీ సిబంది తదితరులు ఉన్నారు

# ఓటు చోరీ చేయటం రాజ్యాంగంపై దాడి చేయడమే

నార్నూర్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు గురువారం రాత్రి "ఓట్ చోర్ గద్దెచోడ్" కార్యక్రమంలో భాగంగా నార్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీతో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ హాజరయ్యారు. నార్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా గాంధీ చౌరస్తా వరకు ఈ నిరసన ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంతో భాజపా నిమ్మక్కైందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే విధంగా ఓటు చోరీ, ఎన్నికల అవకతవకలు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కును హరించడం అంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని పేర్కొన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు చోౖచేసిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేలా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లోకండే దేవు రావు, మాజీ జెడ్పిటిసి బ్రిజులాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానే సంతోష్ దస్తగిరి, జాకిరుల్ల షేక్ దాదాలి కైలాస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మహమూద్ ఎస్టి సెల్ మండల ప్రెసిడెంట్ నగేష్ సోంజి మహిళా నాయకులు సింధు ప్రణీత పాల్గొన్నారు.



## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా అశోక్ యాదవ్

పీడీ జిల్లా కలెక్టర్ చె అవార్డు

ఖానాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామానికి చెందిన వేల్పుల అశోక్ యాదవ్ కు ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా అవార్డు లభించింది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆర్థిక చైర్మన్ సిరిసిల్ల రాజయ్య డి ఆర్ డివో పిడి విజయలక్ష్మి చేతుల మీద శుక్రవారం అందుకున్నారు ఇ మేరకు సంబంధిత సిబ్బంది ఖానాపూర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు



## పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ అవార్డు

నార్నూర్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)

గ్రామ పంచాయతీ కార్యదర్శి పదవి బాధ్యతలు స్వీకరించి, సమయాన్ని కేటాయించి తన అమూల్యమైన సేవలను అందిస్తు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి కుమ్ర మొతిరంప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మరియు జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శికుమ్ర మోతిరాం నార్నూర్ గ్రామ పంచాయతీ తరుపున అభినందనలు అందిస్తు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అందుకున్న పంచాయతీ కార్యదర్శి కుమ్ర మోతిరాం గ్రామ పంచాయతీ తరుపున అభినందనలు తెలిపారు



# మున్సిపల్ సిబ్బంది నాగరాజు సాయిరాజు లకు అవార్డు



**ఖానాపూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన వరుసలో ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన సిబ్బంది దాసరి నాగరాజు రాజులదేవ్ సాయి రాజ్ లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు ఈ మేరకు స్థానిక మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ సిబ్బందిని అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని మెలగాలని అన్నారు.

# ఉత్తమ సేవలకు పోలీసు సేవా పథకం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 15 ,( ప్రజాజ్యోతి ).**

కుంటాల పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సాధిక్ శుక్రవారం ఉత్తమ పోలీసు సేవాపథకం అందుకున్నారు .79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకోని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య చేతుల మీదుగా ఈ పురస్కారం స్వీకరించారు . విధుల్లో నిబద్ధత చురుకుదనం గల సాధిక్ సేవలకు ఆయనను ఎంపిక చేశారు.ఆయన పనిచేసిన ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ తో మంచి పేరును సంపాదించారు. ఈ పురస్కారంతో తను మరింత అంకిత భావంతో సేవలందిస్తానని సాధిక్ అన్నారు .

## బోథ్ గురుకుల డిగ్రీ కళాశాల లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బోథ్ ఏ అదిలాబాద్ లో 79 వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. కళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ శివకృష్ణ ఎం త్రివర్ణ పతాకం ఆవిష్కరిం చారు. తదనంతరం ఈ కార్య క్రమమును ఉద్దేశించి సందేశం ఇచ్చారు, భారతజాతి నిర్మాత లుగా, స్వాతంత్ర ఉద్యమ నా యకుల త్యాగాలను, కృషిని ఆదర్శంగా తీసుకొని జాతి ని ర్మాణంలో భాగస్వాములు కా వాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ లక్ష్మణ్ పుట్ట మాట్లాడుతూ భారతదేశ ము ఎన్నో రంగాలలో అభివృ ద్ధి చెందుతూ వెళ్తుందని, దేశ అభివృద్ధిలో మనమందరం పాలు పంచుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సత్ప్రవర్త న, మానవ విలువలు, సామా జిక బాధ్యతగా ఉండాలని ఎ న్సిసి క్యాడేట్స్ ను, విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రే రణ కల్పించారు.

# ఉన్నత స్థాయికి ఎదిగిన రైతు కుమారుడికి ఘన సన్మానం

**సిరికొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన రైతు రాథోడ్ గణపత్ రావ్ కుమారుడు రాథోడ్ ఆనంద్ కిషోర్ పట్టుదలతో 2019లో జేఈఈ అడ్వాన్స్డ్‌లో 205 ర్యాంక్ సాధించి, దేశ ప్రసిద్ధ విద్యాసంస్థ అయిన ఐఐటీ మద్రాస్ లో చేరాడు. అక్కడ తన విద్యా ప్రావీణ్యాన్ని చా టుతూ ఉన్నత ప్రమాణాలతో బీటెక్ పూర్తి చేశాడు. తాజాగా, టాటా ప్రాజెక్ట్స్‌లో మేనేజర్ పదవిలో ఎంపికై, ఏకంగా రూ. 22 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉ ద్యోగానికి చేరారు. శుక్రవారం రాథోడ్ ఆనంద్ మండలంలో ని పొన్న %ఇ% రోడ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా శాలువాలతో సన్మా నించారు. మిఠాయి తినిపించి మరెన్నో ఉన్నత శిఖరాలు అం దుకొని యువత కు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు మాజి ఎంపీటీసీ బగునూరే మాధవ్ పటేల్, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, కంచం లక్ష్మన్, కిషన్ పటేల్, సీనియర్ నా య కులు షేక్ ఇమామ్,



సాజిత్, రాజేశ్వర్, ఈశ్వర్, పొన్న గ్రామ స్తులు పాల్గొన్నారు.తాజాగా, టాటా ప్రాజెక్ట్స్‌లో మేనేజర్ ప దవిలో ఎంపికై, ఏకంగా రూ. 22 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగానికి చేరిన రాథోడ్ ఆ నంద్ కిషోర్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఐలమ్మ విగ్రహ ధ్వంసం చేసిన దోషులను పట్టుకోవాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

### కాంస్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ముధోల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఉన్న భోసి గ్రా మంలో చాకలి ఐలమ్మ విగ్రహా న్ని ధ్వంసం చేసిన దుండగుల ను త్వరగా పట్టుకొని దోషుల ను కఠినంగా శిక్షించాలని ఎ మ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ డిమాండ్ చేశారు. శుక్ర వారం భోసి గ్రామంలో ధ్వంస మైన విగ్రహాన్ని ఆయన పరిశీ



లించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఈ విగ్రహ ధ్వంసం విషయమై జిల్లా కలెక్ట ర్, ఎస్.పి. తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రజ క సంఘం జిల్లా నాయకులు సుంకేట పోశెట్టితో పాటు పలు వురు నాయకులు విగ్రహ ధ్వం సం ఘటనలో అధికారులు ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇందుకు బాధ్యత వహించి ప్ర భుత్వం కాంస్య విగ్రహం ఏర్పా టు చేయాలని కోరగా తన వం తుగా ప్రయత్నిస్తానని ఎమ్మె ల్యే చెప్పారు.

# ఆదిలాబాద్ లో రాజీవ్ జ్యోతి సద్భావన యాత్రకు ఘనస్వా గతం - వీడ్కోలు

### మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**

34వ రాజీవ్ జ్యోతి సద్భావ నా యాత్ర గురువారం రాత్రి ఆదిలాబాద్ కు చేరుకుంది. ఈ యాత్ర కు మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం బాపూరావు ఘ ణంగా స్వాగతం పలికారు. శు క్రవారం ఉదయం ప్రజా సేవ భ వన్ ఆవరణలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లలో



యాత్రికులు పాల్గొని జా తీయ జెండాకు వందనం చేశా రు.రాజీవ్



జ్యోతి యాత్ర చైర్మ న్ ఆర్. దొరై ఆధ్వర్యంలో గత 33 ఏళ్లుగా సద్భావనా జ్యోతీ యాత్ర కొనసాగుతుందని, యాత్రికులు తెలిపారు. 150 మంది కర్నాటక కాంగ్రెస్ కార్య కర్తలతో కలిసి 34వ జ్యోతి యాత్ర తమిళనాడులోని శ్రీ పె రంబుదూర్ నుండి ఈనెల 9న ప్రారంభమైందని 19న ఢిల్లీకి చే రుకుంటుందని అన్నారు. అక్క డ వీర్ భూమి వద్ద ఏఐసీసీ జాతీయాధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అజయ్ మాకెన్ , ప్రి యాంకా గాందీ, కేసీ వేణు గో పాల్ లాంటి ఏఐసీసీ పెద్దలు జ్యోతిని స్వీకరించి రాజీవ్ స మాధి వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తా రన్నారు. దేశంలో ఉగ్రవాద కా ర్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ సమైక్యత కోసం ఈ యాత్ర సందేశమిస్తున్నట్టు తె లిపారు. అనంతరం మాజీ ఎం పీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బా పూరావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి లతో పాటు పట్టణ కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ జ్యోతి ని దర్శించి ఆదిలాబాద్ నుండి యాత్రికులకు వీడ్కోలు పలికా రు. ఈ కార్యక్రమంలో యాత్రి కులతో పాటు కాంగ్రెస్ నాయ కులు గిమ్మ సంతోష్ , గుడిపల్లి నగేష్ ,సయ్యద్ సుజాత్ అలీ, సయీద్ ఖాన్, బండారి సతీష్, కలాల శ్రీనివాస్,జాఫర్ అహ్మ ద్, బండి దేవిదాస్ చారి, సుధా కర్ గౌడ్ , లోక ప్రవీణ్ రెడ్డి, లో కారి పోశెట్టి, ఎల్మ రామ్ రెడ్డి, మొహమ్మద్ రఫీక్, మహేంద ర్, ఎం. ఏ కయ్యూమ్, అతిక్ ఉర్ రహమాన్, అయాస్, అం జాద్, తోఫిక్, నలిమెల పోతా రెడ్డి, అల్లాబకష్, మహిళా నా యకురాలు శ్రీలేఖ , జుబేదా, అఫ్రోజా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ లో కూలిన ఇళ్లు

**కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాధితుని పరామర్శ**



**సిరికొండ, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కేంద్రంలోని బోయవాడ కాలనీకి చెందిన సంటి లక్ష్మన్న అనే వ్యక్తి కి చెందిన ఇళ్లు గత రాత్రి కురిసి న వర్షానికి తడిసి కూలి పో యింది. మట్టి గోడలు అయి నందున కూలిపోవడం జరి గిం దని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థాని క కాంగ్రెస్ పార్టీ మండల కమి టీ నాయకులు వెళ్లి బాదిత కు టుంబాన్ని సందర్శించి కుటుం బ సభ్యులను పరామర్శించి, వివరాలడిగితెలుస ుకున్నారు. సంటి లక్ష్మన్న కు భరోసా ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు కూడా వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్న దృష్టికి తీ సుకు వెళ్తామని చెప్పడం జరి గింది, త్రుటిలో తప్పిన ప్రమా దంలో ప్రాణ నష్టం జరగలేదు అలాగే స్థానిక ఎ మ్మార్వో కి స మాచారం చెప్పడంతో ఆర్ ఐ రాజేశ్వర్ ను పంపించి కూలి పోయిన గోడల ఫో టోలు, వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పా ర్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్, మండల ప్రధాన కార్యదర్శి బొ డ్డు నవీన్, మండల సీనియర్ నాయకులు, షేక్ ఇమామ్, కం చం లక్ష్మణ్, జింక మల్లేష్, తది తరులు పాల్గొన్నారు.

# తాండూరు మండలంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు. . .

**తాండూర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

తాండూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జోష్ణ జాతీయ జెండా ఎగరవేశారు , అనంతరం విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కే అంజయ్య జండా ఎగరవేశారు, తాండూర్ సర్కిల్ కార్యాలయంలో సిఐ దేవయ్య జండా ఎగరవేశారు, తాండూరు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘ చైర్మన్ దత్తు మూర్తి జాతీయ జెండా ఎగురవేశారు, తాండూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కిరణ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి అనంతరం 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు, తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారిని డాక్టర్ ఝాన్సీ జాతీయ జెండా ఎగరవేశారు తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్ జెండా ఎగురవేశారు తాండూర్ ఉర్దూ మీడియం పాఠశాల లో ప్రధమ ఉపాధ్యాయురాలు ప్రేమలత జెండా ఎగరవేశారు, నితోపాటు ఆయా గ్రామ పంచాయతీలలో కార్యాలయాలలో ఆయా పంచాయతీ సెక్రెటరీ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు, మండలంలో వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు,



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయలో ఘణంగా స్వాతం త్ర వేడుకలు



**ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి)**

స్వాతంత్ర్య దినోత్సవం మనం అనుభవిస్తున్న స్వేఛ్చ ఎందరో వీరుల త్యాగ ఫలమ ని డీసీసీ బీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , మా జీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. 79వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఆదిలా బాద్ పట్టణంలోని కంది శ్రీనివా స రెడ్డి క్యాంపు కార్యాలయం లో జరిగిన జాతీయ పతాకావి ష్కరణ కార్యక్రమానికి హాజరై జెండాను ఎగురవేసారు. మన దేశ స్వాతంత్ర్య కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల త్యాగాలను స్మ రించుకోవాలన్నారు. ఈసంద ర్భంగా ప్రజలకు కాంగ్రెస్ నా యకులకు కార్యకర్తలకు79వ స్వాతంత్ర్య దినోత్సవ శుబా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ , గుడిపల్లి నగే ష్ ,సయ్యద్ సుజాత్ అలీ, స యీద్ ఖాన్, బండారి సతీష్, కలాల శ్రీనివాస్, జాఫర్ అహ్మ ద్, బండి దేవిదాస్ చారి, సు ధాకర్ గౌడ్ , లోక ప్రవీణ్ రెడ్డి, లోకారి పోశెట్టి,ఎల్మ రామ్ రెడ్డి, మొహమ్మద్ రఫీక్, మహేంద ర్, ఎం. ఏ కయ్యుమ్, అతిక్ ఉర్,రహమాన్,అయాస్,అంజాద్, తోఫీక్,నలిమెల పోతా రెడ్డి,అల్లాబకష్ మహిళా నా యకురాలు శ్రీలేఖ , జుబేదా, అఫ్రోజా ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**జిల్లా ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలి పిన జిల్లా ఎస్పీ**

**క్యాంపు కార్యాలయంలో, పోలీ స్ ముఖ్య కార్యాలయం లో త్రి వర్ణ పతాకావిష్కరణ**

**తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది**





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 15, (ప్రజా జ్యోతి)**

ఎందరో మంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర భారతమని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శు క్రవారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం లో, పో లీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభా కాంక్షలు తెలియజేశారు. సా యుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనా ల నడుమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ భారతదేశానికి స్వాతం త్రం రావడానికి కారణం ఎంద రో మంది మహనీయుల ప్రాణ త్యాగమని గుర్తు చేశారు. తె లంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బం ది దేశానికే గర్వకారణం గా ఉం టూ అన్ని రంగాలలో అభివృ ద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సి బ్బంది అందరికీ స్వాతంత్ర ది నోత్సవ శు భాకాంక్షలు తెలియ జేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వే డుకలను ఘనంగా నిర్వహిం చారు. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 79 వ స్వాతంత్ర ది నోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డీ ఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎ ల్ జీవన్ రెడ్డి, హసిబుల్లా, క మతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇ న్స్పెక్టర్లు డి వెంకటి, టి ముర ళి, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.





# గిరిజనుల అభివృద్ధి దిశగా నిరంతర చర్యలు

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)**





గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం దిశగా నిరంతర చర్యలు తీసు కోవడం జరుగుతుందని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఐ టి డి ఏ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి పాల్గొని పోలీసు గౌర వ వందనం స్వీకరించి, స్వా తంత్ర సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంత రం జాతీయ పథకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ ఎందరో మహానీయులు త్యాగా ల ఫలితంగా స్వాతంత్ర్యం సి ద్ధించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్యం, అభి వృద్ధిపై దృష్టి సారించడం జరి గిందని తెలిపారు. 354 ప్రాథ మిక పాఠశాలల్లో 1 వేయి 117 మంది విద్యార్థులు విద్యను అ భ్యసిస్తున్నారని, 1 వేయి 449 మంది ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని తెలిపారు. 193 ఆశ్రమ పాఠశాలల్లో 31 వేల 749 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, ఈ విద్యాసంవత్సరం నుండి పెం చిన చార్జీ ప్రకారం నూతన ఆ హార మెనును ప్రారంభించి నా ణ్యమైన ఆహారాన్ని అందించ డం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మిని గురుకులాలు బాలికలకు 4, ఏకలవ్య పాఠశాలలు కో- ఎ డ్యుకేషన్ 4, అప్ గ్రేటెడ్ జూని యర్ కళాశాలలు బాలికలకు 8, అప్గ్రేటెడ్ జూనియర్ కళా శాలలు 4, జూనియర్ కళాశాల బాలురు 1, బాలికలు 1, డిగ్రీ క ళాశాలలు మహిళలకు 2, పు రుషులకు 1 మొత్తం 25 అం దుబాటులో ఉండగా, 11 వేల 114 మంది గిరిజన విద్యార్థు లు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య, ఆరోగ్య విభా గం ద్వారా ఐటీడీఏ పరిధిలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. 186 ఉప కేంద్రాలు, 8 సామా జిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గిరిజన జనాభాకు మెరుగైన ఆ రోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా డయాలసిస్ సెంటర్ ద్వారా దీర్ఘకాలిక మూ త్ర పిండ పరిస్థితులతో బాధ పడుతున్న రోగులకు అవసర మైన మూత్ర పిండ సంరక్షణ సేవలను అందిస్తోందని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 42 మందికి చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. భూ బ దలాయింపు చట్టంలో భాగం గా ఈ సంవత్సరం 35 బదలా యింపు కేసులు నమోదు చే యడం జరిగిందని, అందులో 12 కేసులు పరిష్కరించడం జ రిగిందని, మిగితా 13 కేసులు విచారణలో ఉన్నాయని తెలి పారు.

అదే విధంగా జీసీసీ ద్వారా ఉమ్మడి జిల్లా లో గిరిజన సహకార సంస్థ, ఐటీ డీఏ ఆధ్వర్యంలో 17 పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు రూపొందించ డం జరిగిందని, అందలో 11 పెట్రోల్ పంపులు స్థాపించి ని రుద్యోగ గింజన యువతి, యు వకులకు ఉపాది కల్పించడం జరిగిందని, మిగతా 6 పంపు లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని, అనేక పథ కాలతో ముఖ్యమంత్రి ముం దుకు వెళ్తున్నారని తెలిపారు. నిరుపేలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబి య్యం తదితర పథకాల ద్వా రా నిరుపేదలకు సంక్షేమ ఫ లాలు అందించడం జరుగు తుందని తెలిపారు. నాడు స్వా తంత్ర్య సమరయోధులు చేసి న పోరాట ఫలితమే నేడు ప్ర శాంతంగా సంబరాలను ఉత్సా హంగా నిర్వహించుకుంటున్నా మని, ఈ రోజు మనం స్వాతం త్ర దినోత్సవ వేడుకలు జరుపు కోవడం మన అందరం అదృ ష్టంగా భావించాలని తెలిపా రు. ప్రతీ ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుభా కాంక్షలు తెలియజేశారు. గిరి జన విద్యార్థులు చేసిన సాం స్కృతిక కార్యక్రమాలు అంద రిని ఆకట్టుకున్నాయి. అనం తరం ఐటీడీఏ లోని శాఖల ఉద్యోగులకు ప్రశంస పత్రాల ను అందచేశారు. ఈ వేడుక లలో ఏవో దమోదరస్వామి, ఏ డి ఎంఅండ్ హెచ్ మనోహర్, పిహెచ్. సందీప్, పివీటీజీ ఏపీ వో మెస్రం మనోహర్, డిపిఓ ప్రవీణ్, అధికారులు, ప్రజా ప్ర తినిధులు తదితరులు పాల్గొ న్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ఎప్పుడు మర్చి పోకూడదు

## జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్

## సీనియర్ సిటిజన్స్ డి కేర్ సెంటర్ కార్యాలయంలో పతాకావిస్కరణ

**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ఎప్పుడు మర్చి పోకూడదని మంచిర్యాల జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ అన్నారు . 79 వ స్వాతంత్ర్య వేడుకలను జిల్లా కేంద్రం లోని కాలేజి రోడ్డు లోగల సీనియర్ సిటిజన్స్ డి కేర్ సెంటర్లో ఘనంగా నిర్వహించి మహనీయు లను



తలచుకున్నారు . మంచిర్యాల వయోవృద్ధుల డి - కేర్ సెంటర్ లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ఆశయన ముఖ్య అతిగా వచ్చ పాతాకావిస్కరణ చేశారు . ఈ కార్యక్రమానికి హాజరు అయిన వయోవృద్ధులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపించారు జిల్లా మహిళా,పిల్లల,వికలాంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ . ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, మహాత్మ గాంధీ , నెహ్రూ, తదితర ఎందరో మహానుభావుల కృషి, వారి త్యాగాల కారణంగా నేడు స్వాతంత్ర్య ఫలాలను పొందుతున్నామని ,అందరు బాగుండాలని కోరారు . ఇక్కడి సమస్యలను తన వద్దకు తీసుకు వస్తే తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అందరికి బిస్కట్లు పంచిపెట్టారు. .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు , రాళ్లబండి రాజన్న , పోచయ్య .రాజిరెడ్డి ,హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి,పాపారావు ,దేవదాసు రెడ్డి ప్రభాకర్ సింగ రాజయ్య మల్లేశం నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న సీనియర్ నాయకుడు. ఎమ్మెల్యే అత్యంత సన్నిహితుడు

**జన్నారం,ఆగస్టు15(ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ సమావేశాలు జరిగిన,సభలు జరిగిన,ప్రభుత్వ కార్యక్రమాలు జరిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్నారం మండల వాసి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు అత్యంత సన్నిహితుడు మిక్కిలినేని రాజశేఖర్ తప్పకుండా కనపడేవాడు.కానీ ప్రస్తుతం ఏ మీటింగ్ జరిగినా గానీ, సభలు జరిగిన గానీ, శంకుస్థాపనలు జరిగినా గానీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిక్కిలినేని రాజశేఖర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నాడు.శాసనసభ ఎన్నికల సమయంలో ఖానాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వెడ్మ బొజ్జు పటేల్ గెలుపు కోసం రేయనక పగలనకా అహర్నిశలు కష్టపడి ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సైతం జన్నారం లో జరిగే కార్యక్రమానికి వచ్చినప్పుడు తప్పకుండా రాజశేఖర్ ఇంటి వద్ద సమావేశమయ్యే వారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కూడా ఆయన ఇంటి వద్దనే సమావేశం అయ్యేవారు.

# సిర్పూర్(టి)లో న్యాయ మూర్తి అజయ్ ఉల్లం, తాసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సత్యనారా యణ,పతకావిష్కరణ

**సిర్పూర్ టౌన్:ఆగస్టు 15 ప్రజా జ్యోతి లైవ్ న్యూస్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయ కార్యాలయంలో న్యాయమూర్తి అజయ్ ఉల్లం,తాసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ రహీం ఉద్దీన్,మండల ప్రజా పరిష త్ కార్యాలయంలో ఎంపీ డీఓ సత్యనారాయణ, మండల విద్యాధికార్యాల యంలో ఎంఈఓ వేణుగో పాల్,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏసిడిపిఓ హేమలత,అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో గ్రీష్, అటవీశాఖ క్షేత్రధి కార్యాల యంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శశిధర్, ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో డాక్టర్ జోగేందర్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కమలాకర్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రెటరీ తిరుపతి,సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రిన్సిపాల్ శారద, కేజీబీవీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ నాగసుధా, కాగజ్ నగర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రిన్సిపా ల్ భాగ్యమ్మ ,హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో డీలర్ మొహమ్మద్ ఖుర్షిద్ హుస్సేన్, యమ్ని మస్జిద్ లో ఉన్న మదర్సాలో ముఫ్తీ అబ్దుల్ రఫీఖ్ కాశ్మీ, ఒసామా బిన్ అవద్ అదే విధంగా వివిధ ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగర వేశారు.అనంతరం జాతీ య పథకానికి వందనం సమర్పించారు.సీట్లు పంచి 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.తాసిల్దార్ రహీము ద్దీన్ విద్యార్థినులకు నోటు బుక్కులు పెన్నులు అందజే శారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.ఠచీశీఅవ౧



# అనేకమంది వీరులు ప్రాణ త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారు

### సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు



**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

అనేకమంది వీరులు ప్రాణ త్యాగాలు చేసి మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు కొనియాడారు. యూనియన్ ఆద్వర్యం లో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరిపారు . 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏఐటియుసి కార్యాలయం నర్సయ్య భవన్ వద్ద ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య , ముష్కె సమ్మయ్య , శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 79 వసంతాలు అవుతున్న స్వాతంత్ర ఫలాలు పూర్తిస్థాయిలో కార్మికులకు అందడం లేదని అన్నారు . కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్ర మోహన్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, వివిధ గనుల ఫిట్ కార్యదర్శిలు మోతే లచ్చన్న,ఆకుల లక్ష్మణ్, గునిగంటి నర్సింగరావు, మురళి చౌదరి, మారుపెల్లి సారయ్య, జాడి రాజ్ కుమార్, అనంతరెడ్డి, రమణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి) హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన హెచ్.పీ గ్యాస్ విత్రక్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్

సిర్పూర్ టౌన్:ఆగస్టు15,, ప్రజా జ్యోతి న్యూస్:ు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో స్వతంత్ర స్వతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని అట్టి సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. యామిని మజీద్ లో ఉన్న మదర్సా విద్యార్థులు జాతీ య పథకానికి వందనం సమర్పించారు. స్వీట్లు పంచి ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం మహ మ్మద్ ఖుర్షిద్ హుస్సేన్ మాట్లాడుతూ!భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయు లు,అమరవీరులకు వంద నం అర్పించారు.ఈ




కార్య క్రమంలో హుస్సేన్ కుటుం బ సభ్యులు,బంధు మిత్రు లు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





### ఆకట్టుకున్న విద్యార్థినుల కార్యక్రమాలు

**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిను లు చేసిన అనేక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి . ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనూష,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యాసరచన, ఉపన్యాస, పాటల, చిత్రలేఖనం, మెహిందీ, క్లాస్ రూమ్ డెకరేషన్ మొదలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ఆయా తరగతుల లీడర్సు కు ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ అందజేశారు. విద్యార్థినులు వివిధ రకాల పిరమిడ్స్ ఆకారాలలో జెండాకు అభివాదం చేశారు . సాంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వర్తమాన జాతీయ అంశాలైన అక్రమ వలసలు , ఆపరేషన్ సింధూర్, అమెరికా టారిఫ్స్ వంటి వాటి గురించి తెలిపారు. కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ కే.. సరిత, యూనిట్ 1,యూనిట్ 2 కోఆర్డినేటర్స్ కే . రజిత,%+%.ప్రభావతి మొదలైన వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం గానిర్వహించారు.

# స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించింది

### 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది

### 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు . మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరులకు, త్యాగ ధనులకు ఈ సందర్భంగా మనందరి తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు . శుక్ర వారం సింగరేణి లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన వేడుకలలలో పాల్గొన్నారు .సింగరేణి అధికారులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతి నిధులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పురజనులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక ప్రజలు అందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .అయన మాట్లాడుతూ,వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, అంతరిక్ష పరిశోధనలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో ఉన్నతిని సాధించామని, ఒకప్పుడు ప్రతీ విషయంలోనూ ఇతర దేశాలపై ఆధారపడి న మనం ఇప్పుడు దాదాపు పూర్తి స్థాయిలో స్వావలంబన, స్వయం సమృద్ధి సాధించ గలిగామన్నారు . ఈక్రమం లో నేడు మన భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడింద ని, ఇది మనకెంతో గర్వకారణమని, త్వరలోనే మన భారతదేశం అన్ని రంగాలలో కూడా ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి ఎదగాలని అందుకు భారతీయులుగా మన వంతు కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని , రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుందని అలాగే 1,200 మెగా వాట్ల థర్మల్ విద్యుత్తు, మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను కూడా అందించ డం జరుగుతుందన్నారు . తమ వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని, థర్మల్ విద్యుత్ ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు . ఇక్కడ కొన్ని విషయాలను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని నేడు బొగ్గు మార్కెట్ లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో దక్షిణ భారత దేశంలో కేవలం సింగరేణి సంస్థ ఒక్కటే బొగ్గును ఉత్పత్తి చేస్తుండేది. కానీ ఇప్పుడు అనేక ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయని , ఈ కంపెనీలతో మనం పోటీపడే పరిస్థితి ఏర్పడిందని, మన ఓపెన్ కాస్ట్ గనులు టన్ను బొగ్గుకు సగటున సుమారు 8 క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాల్సి రావడం, భూగర్భ గనుల్లో కూడా ఉత్పత్తి వ్యయం పెరగడంతో మనం బొగ్గు ధరలను పెంచుకోవాల్సి వచ్చింద న్నారు. ఇటీవల కాలం వరకు మన బొగ్గుకు డిమాండ్ ఉందని కానీ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపెరగడం, ముఖ్యంగా సౌర, పవన విద్యుత్ పెద్ద ఎత్తున అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం మన బొగ్గుకు డిమాండ్ క్రమంగా తగ్గుతోంద న్నారు. కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే కోటి 25 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరిగిందని, కొత్త క్వార్టర్ల నిర్మాణం, కార్మికుల బిడ్డలకు కూడా సివిల్స్ లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయితే లక్ష రూపాయల ప్రోత్సాహక నగదు,, పలుచోట్ల కొత్తగా ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టి వాటిని ప్రారంభించడం జరిగింద న్నారు . ఉద్యోగుల్లో క్రమశిక్షణ పెంపొందించడం ద్వారా మంచి ఉత్పాదకత సాధించాలన్నదే ప్రధాన లక్ష్యమని, కాబట్టి కార్మికులు, అధికారులు అందరూ ఉత్పాదకత పెంపుదలకు, పని గంటల సద్వినియోగానికి సహకరించాలని ప్రతి ఒక్కరూ ఇది నా సంస్థ అనే భావనతో పనిచేయాలని కోరారు . అ నంతరం ఉత్తమ ఉద్యోగుల కుటుంబాలను అయన సన్మానించారు .



# ప్రతి పౌరుడు దేశానికి స్వాతంత్ర్యము తెచ్చిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమీషనర్ కె. సంపత్**



**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ప్రతి పౌరుడు దేశానికి స్వాతంత్ర్యము తెచ్చిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని మంచిర్యాల నగరపాలక సంస్థ కమీషనర్ కె. సంపత్ కోరారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాలలోని నగరపాలక సంస్థ లోని గాంధీ పార్కు దగ్గర నగరపాలక సంస్థ కమీషనర్ కె. సంపత్ జాతీయ పాతకావిష్కర చేశారు . ఈ సందర్భంగా అయన దేశానికి స్వాతంత్ర్యము తెచ్చిన వారి సేవలను కొనియాఫారు . తదుపరి ముఖారం చౌరస్తా లో నగరపాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ బి. రాజమనోహర్ జాతీయ పాతకావిష్కరణ చేశారు . అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలోకమీషనర్ కె. సంపత్ జాతీయ పాతకావీష్కర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ ఎస్ కరుణాకర్, ఆర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, సానిటరీ సూపర్ వైసర్ ఎల్ . కుమార స్వామి,సానిటరీ ఇన్స్పెక్టర్ యం. వైకుంఠం, వార్డు ఆఫీసర్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండగ్గా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలు

**లక్షెట్టిపేట, ఆగష్టు15(ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, పోలీస్ స్టేషన్లో సీఐ రమణ మూర్తి, ఎంపిడిఓ సరోజ,అగ్రికల్చర్ ఏ ఓ శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, ఎస్టీఓ వసంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్,ఐ కే పీ లో ఏ పి ఎం, వెటర్నరీ లో డాక్టర్ యాకుబ్ రెడ్డి, ఏం ఈ ఓ శైలజ, ఎక్సైజ్ ఎస్సై శంకర్, సామాజిక ఆసుపత్రిలో డాక్టర్ ఆకుల శ్రీనివాస్, ఫారెస్ట్ ఆఫీస్ లో డిఆర్ఓ సునీత, న్యాయస్థానంలో సూపరింటెండెంట్ ఇంతియాజ్, ఉత్కూర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు ఆరిఫ్ , ఆవోపా ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డు లలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రజాకార్లపై ఆగడాలపై ఆకృత్యాలపై పోరు సాగించిన పోరాటయోధుడు

**మంచిర్యాలలో ఘనంగా అనభేరి ప్రభాకర్ రావు జయంతి**



**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

రజాకార్లపై ఆగడాలపై ఆకృత్యాలపై పోరు సాగించిన పోరాటయోధుడు ప్రభాకర్ రావు అని జాతీయ మంచిర్యాల జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు .శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర అనభేరి ప్రభాకర్ రావు జయంతిని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ , ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మండల్ లో భూస్వామి కుటుంబం లో జన్మించిన ప్రభాకర్ రావు సమ సమాజ స్థాపన కోసం పేద ప్రజల విముక్తి కోసం తుది శ్వాస వరకు పోరు సాగించారన్నారు .ఈ పోరాటయోధునికి నేటి ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం అంటే బాధాకరమని,ఆ రోజుల్లోనే సాయుధ పోరాటాన్ని ఎంచుకొని ఆ పోరాటంలో తెలంగాణలోని మొట్టమొదటి అమరుడు ప్రభాకర్ రావు అని, ఈయన జయంతిని,వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అలాగే విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న ,కనుకుంట్ల మల్లయ్య, శాఖపూరి బీమ్ సేన్, నల్ల నాగేంద్రప్రసాద్ ,పంపరీ వేణుగోపాల్, ప్రదీప్, యూసుఫ్ చంద్రగిరి చంద్రమౌళి, శివ తేజ,ప్రదీప్,కుమార్, కమలాకర్, సురేందర్ చారి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి**

**79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారీగా బైక్ ర్యాలీ**





**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి కోరారు .79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీ లో బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి ,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. పట్టణం లోని ఐ .బి చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నమస్కరించారు .ఈ సందర్భంగా రఘునాథ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎందరో మహ నీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దిశగా గత 11 సంవత్సరాలుగా దేశం కోసం పని చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, బొలిశెట్టి అశ్విన్, కోడి రమేష్, ముదాం మల్లేష్, రంగ శ్రీశైలం, బోయిని హరి కృష్ణ, జయరామ రావు, సప్పిడి నరేష్, కర్ర లచ్చన్న, కర్రె చక్రి, బోయిని దేవేందర్, కోడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల ఉద్యమ స్ఫూర్తితో ఈ స్వేచ్ఛ, స్వాతంత్రం సిద్ధించిన రోజు

**మంచిర్యాల/నస్పూర్ , 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ఎందరో మహానుభావుల ఉద్యమ స్ఫూర్తితో ఈ స్వేచ్ఛ, స్వాతంత్రం సిద్ధించిన రోజని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.ఎందరో మహానుభావుల ఉద్యమ స్ఫూర్తితో ఈ స్వేచ్ఛ, స్వాతంత్రం సిద్ధించిన రోజని అన్నారు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా నస్పూర్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం వద్ద మువ్వన్నెల జాతీయ (త్రివర్ణ) పతాకాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఎగురవేశారు . తదంతరం నూతన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంకు ఓపెనింగ్ చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి , ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నడిపల్లి విజిత్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఎందరో త్యాగ జీవుల ఫలితంగా మరెందరో అమర జనుల త్యాగాలు, . కావున దేశ సమగ్రతను,దేశ సౌభ్రతత్వాన్ని కాపాడటం కోసం మనందరం తోటి వారిని చైతన్యవంతులు చేస్తూ దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడుదామన్నారు . అంతేకాకుండా స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితోనే మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతియుత మార్గంలో తెలంగాణ ఉద్యమా న్ని నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినారన్నారు . ఇదే స్ఫూర్తితో కార్మికుల హక్కులు, ఆర్థిక ప్రయోజనాల కోసం పాటుపడాలని సూచించినారు. శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి , జాయింట్ సెక్రటరీ సత్తయ్య , మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి పవన్, నాయకులు అత్తి సరోజ, బేర సత్యనారాయణ, వంగ తిరుపతి, సంపత్ యూనియన్ డివిజన్ నాయకులు గనుల ఫిట్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగిల్ విండో చైర్మన్ కు సన్మానం



వాంకిడి ఆగస్టు 15(ప్రజా జ్యోతి )

వాంకిడి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పాలక మండలకి స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు, సింగిల్ విండో చేర్మెన్ జాబోరే పెంటూ కు బాల్యమిత్రుడు విభూతి శివశంకర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేపాజీ, డైరెక్టర్లు సీతారాం, దిగంబర్, సీఈఓ ఓ మాజీ, సిబ్బంది శ్రీరామ్, మారుతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న తాండూర్ ఎస్సై

తాండూర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

తాండూర్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్ మాదారం ఎస్సై సౌజన్యకు, స్వతంత్ర దినోత్సవం



పురస్కరించుకొని శుక్రవారం రోజున బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసపత్రాన్ని అందుకోవడం జరిగింది. ఇటీవల భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిండు గర్భిణీ రక్షించి సురక్షితంగా ఆస్పత్రుల్లో ప్రసవించే విధంగా ఏర్పాటు చేసిన అతని ధైర్యసహాసాన్ని గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ప్రశంస పత్రాన్ని అందుకోవడం పట్ల పోలీస్ శాఖ వారి తరపున బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్యతో పాటు తోటి సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు..

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నస్పూర్ టౌన్ ఆగష్టు 15(ప్రజా జ్యోతి)

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీరాంపూర్ ఆటో యూనియన్ అధ్యక్షులు చెల్ల విక్రమ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేసి స్కూల్ పిల్లలకు బుక్స్,పెన్నులు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా చెల్ల విక్రమ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఆటో కార్మికుల డ్రైవర్ల బ్రతుకులు మారలేదని ఇప్పటికైనా పాలకులు ఆలోచించి ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో శ్రీరాంపూర్ గౌరవ అధ్యక్షులు గోలేటి శివ, శ్రీరాంపూర్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు

ఐఎన్టీయూసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవము

మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ఆ కాలంలోని వారి పోరాట స్పూర్తిని, ఐక్యతను నేటి తరం వారు ఆదర్శంగా తీసుకోవాలని ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు , శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇన్చార్జి జెట్టి శంకర్రావు పిలుపు నిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఐఎన్టీయూసీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా జెట్టి శంకర్రావు హాజరయ్యారు. జాతీయ జెండాను సీనియర్ ఐఎన్టియుసి నాయకులు మెండె వెంకన్న ఆవిష్కరణ చేశారు . జాతీయ గీతాన్ని ఆలపించి, వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలో కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్, పిట్ కమిటీ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, ఉద్యోగిణి ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు అందరి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కేంద్ర, బ్రాంచ్, పిట్ కమిటీ నాయకులు–గరిగస్వామి, కలవేని శ్యాము, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, భీమ్ రవి, చాట్ల అశోక్, ల్యాగల శ్రీనివాస్, ఐరెడ్డి తిరుపతి రెడ్డి, అనిల్ రావు, మెండ వెంకన్న, జీవన్ రావు, అశోక్, చంద్రమోహన్, నీలం సదయ్య,ఎల్లయ్య, ప్రవీణ్,వసదీప్, తిరుపతి, కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణిలో హెచ్ఎంఎస్ యూనియన్ హక్కుల కోసం పోరాటాలు సాగిస్తుంది

హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ అండ్ వేజు బోర్డ్ మెంబర్ రియాజ్ అహ్మద్

మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

సింగరేణిలో హెచ్ఎంఎస్ యూనియన్ హక్కుల కోసం పోరాటాలు సాగిస్తుందని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ అండ్ వేజు బోర్డ్ మెంబర్ రియాజ్ అహ్మద్ అన్నారు . 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని ఆర్ జి – 3 సెంటినరీ కాలనీ లో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు . జాతీయ త్రివర్ణ జెండాను ఎగరవేసి జాతీయ గీతం పాడారు , ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడారు . సింగరేణిలో జరుగుతు న్న పరిణామాలను కూడా ప్రస్తావించారు . ఈ కార్యక్రమంలో ఏఎల్పి ఫిట్ సెక్రెటరీ రేవల్లి రాజశేఖర్, ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ కొమ్ము మదనయ్య , సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్ , ఎ ఎల్ పి బ్రాంచ్ సెక్రెటరీ మహేష్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు హుస్సేన్, అజయ్, శ్రీకాంత్, సోషల్ మీడియా ఆర్గనైజర్ రవి , చీఫ్ ఆర్గనైజర్ రంగు అంజి , మైనింగ్ ఇంచార్జ్ కార్తీక్ ఓవర్మెన్ , కార్యకర్తలు శ్రీనివాస్, నాగరాజు, కిరణ్ ,శ్రీను, అజయ్ కిరణ్ ,రమేష్ ,గంగన్న, రవీందర్,కుమార్ దీపక్ లు పాల్గొన్నారు .

## కలెక్టర్ వెంకటేష్ దొత్రే చేతుల మీదుగా అత్యు త్తమ సేవ పురస్కార అవార్డు అందుకున్నసిర్పూర్ (టి) ఫారెస్ట్ బేస్ క్యాంప్ వాచర్ ఇర్ఫాన్ అహ్మద్

సిర్పూర్ టౌన్: ఆగస్టు 15,ప్రజా జ్యోతి న్యూస్:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని మండ లాల్లో అన్ని శాఖల్లో విధు లు నిర్వహిస్తు అత్యుత్త మ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వతంత్ర దినోత్సవ వేడు కల్లో పాలనాధికారి వెంక టేష్ దొత్రే చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయ డంలో భాగంగా సిర్పూర్ (టి)అటవీ క్షేత్రధికారి కార్యాలయం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో బేస్ క్యాంప్ వాచర్ గా రాత్రి అనగా పగలనగా దట్ట మైన అడవిలో నిరంతరం శ్రమిస్తూ పారదర్శకత తో,జవాబుదారీ తనంతో, నవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా విధులు నిర్వ హిస్తున్న ఇర్ఫాన్ అహ్మద్ టైగర్ ట్రాకింగ్ లో అత్యు త్తమ ప్రదర్శన కనబరిచి నందుకు వారు చేస్తున్న సేవకు గుర్తింపుగా ఈరోజు వారికి స్వతంత్ర దినోత్సవ వేడు కల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అత్యుత్తమ సేవ పుర స్కార అవార్డును అందించి అభినందించారు.



# మంచిర్యాలలో జండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

మంచిర్యాల నియోజకవర్గం లో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంచిర్యాలలో జండా ఆవిష్కరణ చేస్తారు . ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమయోదుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు . వారి బాటలో నడవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భారీగా తరలి వచ్చిన భక్తులు



**దండేపల్లి, ప్రజాజ్యోతి:**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం భారీగా భక్తులు తరలివచ్చారు. ముందుగా గోదావరి లో పుణ్యస్నానాలు ఆచరించి గుట్టకు వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు, వందలాదిమంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**జైపూర్: ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామానికి చెందిన గుడికందుల చంద్రం,గుడికందుల వెంకటేష్,లు ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరారు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ మండల జెడ్పిటిసి మేడి రవి,మాజీ ఎంపీటీసీ బడుగు రవి,సోషల్ మీడియా జలంపెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ చేతుల మీదుగా కండువా కప్పి చేరికలు జరిగాయి,ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జలంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని టిఆర్ఎస్ పార్టీలో అందరికీ న్యాయం జరిగిందని అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది ఒక్క టిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు, ప్రత్యేకమైన పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు, ప్రజలందరి కోసం పోరాడే దాన్ని గమనించి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ఆంగ్లంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు

**జైపూర్: ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరిగిరాళ్ల అచ్యుత,బల్గూరి సాయి, ప్రదీప్,లు ఇంగ్లీష్ భాషలో 10/10 జీపీఏ సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులు సత్తయ్య జంబోజు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతిని ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించారు, ప్రతి సంవత్సరం తో పాటు ఈ సంవత్సరం కూడా విద్యార్థులు తమ తమ విషయాలలో తమ ప్రతిభను చూపించాల్సిందిగా విద్యార్థినీ విద్యార్థులను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోరారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగోతు శ్యాంసుందర్ వ్యాయామ ఉపాధ్యాయులు సిరంగి గోపాల్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




# మంచిర్యాల వాడవాడల్లో, కార్యాలయాల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా

**మంచిర్యాల, 15, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల పట్టణంలో 79 వా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. స్వాతంత్రం తీసుకురావడానికి పోరాడిన స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పట్టణంలోని మార్కెట్ ఏరియా ముకరం చౌరస్తా హమాలివాడ రామ్ నగర్ కాలేజీ రోడ్డు అంబేద్కర్ హైవే చౌరస్తా పాత మంచిర్యాల తదితర ప్రాంతాలోని పాఠశాలలు డిగ్రీ ఇతర కళాశాలలో, పోస్ట్ ఆఫీస్ ,మున్సిపల్, పోలీస్ స్టేషన్ వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాల్లో అమల సంఘం ఇతర సంఘాల ఆధ్వర్యంలో పలు చౌరస్తాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి స్వాతంత్ర సమరయోధులకు జోహార్లు అర్పించారు. రాంనగర్ ఓవర్ బ్రిడ్జి దగ్గర జరిగిన కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇట్లు సత్యనారాయణ, ఇతర తాపీ, భవన నిర్మాణ సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఇంటి వద్ద ఆయన పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాంనగర్ లో గల సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రధానాచార్యులు పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాలకు సంబంధించిన కోలాటం తదితర విన్యాసాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.





# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.




దండేపల్లి,ప్రజాజ్యోతి:మాజీ శాసనసభ్యుడు నడిపల్లి దివాకర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం దండేపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేస్తున్న నాయకుడు దివాకర్ రావు అన్నారు. ఆయన మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ కాసనగొట్టు లింగన్న, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ రేణి శ్రీనివాస్ యాదవ్,నాయకులు గొట్ల భూమన్న, అల్లంల సంతోష్, బొమ్మెన మహేష్, లక్ష్మీనారాయణ, సుధాకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

దండేపల్లి,ప్రజాజ్యోతి: వికసిత్ భరత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ శుక్రవారం దండేపల్లి మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో బైక్ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి ముఖ్య అతిథిగా పాల్గొని. మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ బీజేపీ పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీని స్థానిక పార్టీ కార్యాలయం నుండి మెదరిపేట వరకు నిర్వహించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఎందరో మహనీయులు త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దిశగా గత 11 సంవత్సరాలుగా దేశం కోసం పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బందెల రవి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు కొండ నరేశ్,గోపతి రాజయ్య ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్,నాయకులు బత్తుల శేఖర్, గాలిపల్లి సత్యనారాయణ,ఎంబడి సురేందర్, గంగాధర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యవసాయ అధికారిగా మార్క్ గ్లాడ్ స్టన్



**జైపూర్: ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా జైపూర్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మార్క్ గ్లాడ్ స్టన్ జిల్లాలో ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎంపిక అయ్యారు. స్వతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ చేతులు మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మార్క్ గ్లాడ్ స్టన్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి రైతు సేవనే ప్రథమ లక్ష్యంగా విధులు నిర్వహించి మండలంలో వ్యవసాయం అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అగ్రగామిగా సింగరేణి నిలుస్తుంది – జిఎం దేవేందర్

**మందమర్రి , ఆగష్టు 15(ప్రజాజ్యోతి):**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం జి. దేవేందర్, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు కార్మిక ప్రాంత ప్రజలకు ఉద్యోగులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 11 సంవత్సరాల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా వృద్ధిని సాధిస్తూ సింగరేణి సంస్థ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. సంస్థ సి అండ్ ఎండి ఎన్ బలరామ్ ఆదేశాలతో కార్మిక ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను, ఉత్పత్తి ఉత్పదగా వివరాలను వెల్లడించారు. అనంతరం ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల, 15, ఆగస్టు ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మి నగర్ కాలనీ 28 వ వార్డులో తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికన్నా ముందు జాతీయ పతాకాన్ని సంఘం నాయకులు ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధులను, వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని, అదే విధంగా గత 25 సంవత్సరాల నుంచి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ 50 శాతం పెంచాలని అదే విధంగా 2017 నుండి పెరిగిన 20 లక్షల గ్రాజుటి చెల్లించాలని కోరారు. ఏరియా ఆసుపత్రులలో విశ్రాంత కార్మికులకు ఉచితంగా వైద్యం అందించాలని, బీపీ , షుగర్ ఇతర వ్యాధుల కార్మికులకు గోళీలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం మేరకు స్వంత గృహాలు లేని వారికి 250 గజాల స్థలాన్ని కేటాయించాలని, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని, మారుపేరులను సరి చేయాలని, సింగరేణి లో నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు బాయిలను ప్రారంభించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి , సింగరేణి యాజమాన్యానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .
ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న , సంఘం నాయకులు గోపతి లక్ష్మణ్ , అడిచర్ల రాజేశం , కె రాజా గౌడ్ , టీ మల్లేష్ , భూమయ్య, శేఖర్ , బాపు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగులుగా పలువురికి అవార్డులు

లక్షెట్టిపేట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా లక్షెట్టిపేటకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందుతూ జిల్లా సమీకృత కార్యాలయం మంచిర్యాలలో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడిఓ సరోజ, సి డి పి ఓ రేష్మ, ఏ డీ ఈ (ఆపరేషన్స్ )గా ప్రభాకర్ రావు, ప్రోహిబిషన్%ది%ఎక్సైజ్ కానిస్టేబుల్ సాయిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ పరం జ్యోతి అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్ లతో పాటు డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ , పోలీస్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్ (3049) లు అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను ఉన్నత అధికారులు, సహా ఉద్యోగులు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలిపారు.



# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**మందమర్రి , ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ నేడు భారతీయులందరు జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వెనుక ఎంతోమంది త్యాగాలు ఉన్నాయని అన్నారు. వ్యాపార వర్తక ఆలోచనలతో భారత్ లో అడుగుపెట్టిన ఆంగ్లేయుల ఆధిపత్యానికి 1857 సైనిక తిరుగుబాటు నుండి లక్షలాది మంది బాలి అయ్యారని అన్నారు. ఎన్నో త్యాగాలు మరెన్నో పోరాటాలతో చివరకు ఆగస్టు 15, 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిందని అన్నారు. బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొందిందని మహానుభావులకు, మహా నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ ఆ త్యాగమూర్తుల ఆదర్శాలు ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు అధికారుల ఆదేశాలతో పట్టణ మున్సిపాలిటీ అధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, మురుగు వ్యవస్థ మొదలగు పక్కా రోడ్లు వంటి రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి ఎన్.రాజేశ్వర్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, మున్సిపల్ మేనేజర్ టి.రాజేశ్వరి, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం. ఏ.సమీర్, జూనియర్ అసిస్టెంట్లు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, 24 వార్డుల రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ పాల్గొన్నారు..

# జెండా గద్దె కూల్చిన ప్రదేశంలోనే జాతీయ పతాక ఆవిష్కరణ

### వెన్నెల వివో మహిళా సంఘం ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**జైపూర్, ఆగస్టు 15: (ప్రజా జ్యోతి)**



జైపూర్ మండల కేంద్రంలో జాతీయ జెండా గద్దె కూల్చివేత వివాదం మధ్య, అదే ప్రదేశంలో మహిళా సంఘ సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వెన్నెల వివో గ్రామ సమాఖ్య సంఘం భూమిలో, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ సభ్యులు జాతీయ జెండా ఎగరేయడానికి గద్దె నిర్మించారు. అయితే, ఆ భూమి తమదేనని ప్రకటిస్తూ గోదావరిఖని ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా గద్దెను కూల్చివేసినట్లు సంఘం సభ్యులు ఆరోపించారు. ఈ పరిణామంపై వెనుకడుగు వేయకుండా, సంఘ సభ్యులు అదే ప్రదేశంలోనే పలు శాఖల అధికారులు, అధికార–విపక్ష పార్టీల నాయకుల సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివో సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీతా, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గుండు తిరుపతి, ఐకెపి ఎపిఎం సంతోష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు అంబాల రవి, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, అంబాల సంపత్ రెడ్డి, పల్లి శాఖల అధికారులు పాల్గొన్నారు.
జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వడం మన అందరి బాధ్యత. గద్దె కూల్చివేత అవమానకరమైనప్పటికీ, అదే ప్రదేశంలో జెండాను రెపరెపలాడించడం ద్వారా దేశభక్తిని చాటుకున్నాం అని మహిళా సంఘ సభ్యులు పేర్కొన్నారు.

# దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానీయులు త్యాగధనులయ్యారు

**మంచిర్యాల, 15, ఆగస్టు ( ప్రజా జ్యోతి ):**

దేశానికి స్వాతంత్రాన్ని సాధించి స్వతంత్ర పలాలను అందరికి అందజేయడానికి ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను బలిదేశారని దేశానికి స్వాతంత్రం రావడానికి త్యాగం చేశారని మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాల అసిస్టెంట్ ఏటీఎం మేనేజర్ అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్ లు అన్నారు. పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ అయూబ్, ఏజీఎం అరవిందరెడ్డి లు జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థుల వేషధారణ, ఇతర కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు, విద్యార్థుల ప్రసంగాలు కూడా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అయూబ్, డీన్ శ్యామ్, ఏజీఎం అరవిందరెడ్డి, ఇన్చార్జీలు ఆగమాత కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



